అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటీ : ప్రస్తుత అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని నెలవంక, సీమూరు గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గారంటీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అశోక్ సమక్షంలో సీమూరు గ్రామంలో సుమారు 50 కుటుంబాలు వైసిపి నుండి టిడిపి పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా కలిసి వారిలో భరోసా కల్పించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించడమే కాకుండా బూత్ స్థాయి కార్యకర్తల నుండి పార్టీ అధినేత వరకు టిడిపి పార్టీ శ్రేణులంతా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు.బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ప్రారంభం రోజునే మంచి ఆదరణ లభించిందని సీమూరు గ్రామం నుండి వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన 50 కుటుంబాలు టిడిపిలో చేరటం శుభపరిణామని అన్నారు. అధికార వైఎస్ఆర్సిపి పార్టీపై ప్రజలు విసుకుచెంది మార్పును కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పొందల కృష్ణారావు, బి రమేష్, భీమా రౌలో, ఎస్వి రమణ, మణిచంద్రప్రకాష్, బార్ల చినబాబు, పి రాజు, ప్రగడ మనిబాబు, లక్ష్మి, హరికృష్ణ బిసాయి, భాగ్యశ్రీ, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జులు, తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శారీరక మానసిక దృఢత్వంతోనే మెరుగైన సేవలు : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : శారీరక మానసిక దృఢత్వంతోనే మెరుగైన సేవలు అందించవచ్చు అని ఎస్ పి జి ఆర్ రాధిక అన్నారు. ఎచ్చెర్ల లోని సాహిత పోలీసు మైదానంలో శుక్రవారం సాయుధ సిబ్బంది నిర్వహించిన ఫెరెడ్‌ను ఆమె పరిశీలించారు. ముందుగా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన సందర్భంగా మాట్లాడారు పోలీస్ సిబ్బంది కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు పోలీస్ సంక్షేమానికి అత్యంత ప్రధాని ఇస్తున్నట్లు చెప్పారు సిబ్బంది సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు టి పి వి, జె తిప్పేస్వామి, ఏఆర్‌డిఎస్‌పివిఎస్ వాసన్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు : గ్రామ స్థాయిలో యువతీ యువకులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడ సంగ్రామంలో భాగస్వాములై తమ ప్రతిభకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకొని వచ్చే విధంగా యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు కోరారు. సారవకోట మండలం ధర్మలక్ష్మీపురం సచివాలయంకి సంబంధించి ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాలొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంలో సచివాలయ సిబ్బంది స్థానిక యువతీ యువకులకు ఆడుదాం ఆంధ్రపై అవగాహన కల్పించాలని గ్రామాలలో ఉన్న యువతీ యువకులు పోటీలలో పాల్గొనే విధంగా చూడాలని గ్రామస్థాయి నుంచి మండల స్థాయికి ఎంపికైన వారిని అక్కడ ప్రతిభ కనబరిచేవారు నియోజకవర్గ స్థాయిలో ఆడాల్సి ఉంటుందన్నారు. ఆ తర్వాత జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. ఈ మేరకు ప్రతిభ ఉన్న క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, మండల అధికారులు, సీనియర్ నాయకులు ఇప్పిలి ఆంజనేయ ప్రసాద్, ధర్మలక్ష్మీపురం సర్పంచ్ జన్ని అనిరుద్రుడు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస : వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వ నాశనమైందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. శుక్రవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని మొగిలిపాడు, పలాస మండలం రంగోయి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పర్యటించి వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన అనంతరం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశం పెట్టనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో మంత్రి అప్పలరాజు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఖరీఫ్ లో పంట భూములకు సాగునీరు అందించలేని పరిస్థితిలో మంత్రి ఉన్నారన్నారు. పంటలు పండక రైతులు అల్లాడుపోతుంటే పలాస నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. కేవలం ప్రభుత్వ భూములు ఆస్తులు దోచుకోవడమే తప్ప నియోజకవర్గ ప్రజలకు ఏమి ఉపయోగం లేదన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబు రావు, లోడగల కామేశ్వరరావు,గాలి క్రిష్ణరావు, గురిటి సూర్యనారాయణ, బడ్డ నాగరాజు,సప్ప నవీన్, డిక్కల ఆనందరావు, రవిశంకర్ గుప్తా, గోళ్ళ చంద్రరావు,శాసనపురి మురళి,సత్యం, కుమ్మరి అత్మారావు, కుమ్మరి శివాజీ, బర్ల క్రిష్ణరావు,బూర్ల కృష్ణంరాజు, టిడిపి మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్ కుమార్, కార్యదర్శి దువ్వాడ సంతోష్ కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బిఆర్ ఏయూలో డయల్ యువర్ యూనివర్సిటీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ప్రతి నెల నిర్వహించే డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమాన్ని శనివారం జరుగుతుందని వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్ ఏ ప్రసాద్ తెలిపారు. వర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులు ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య అకడమిక్ సంబంధిత సందేహాలను నివృత్తికి ఫోన్ నెంబర్లు 82478 61919 కు సంప్రదించాలన్నారు.

ఎ.పి.ఎస్.ఎస్.టి.ఎఫ్. నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఆంధ్రప్రదేశ్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ పాఠశాల సముదాయ స్థాయి సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బాదాన రాజు, రాష్ట్ర కౌన్సిలర్ కె.రాజేశ్వరరావు తెలియజేసారు. పాఠశాల సముదాయ స్థాయి కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా కె.భానుమూర్తి, గౌరవ సలహాదారుగా శివప్రసాదరావు, అధ్యక్షులుగా కోట లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా టి.చందనరావు, సహాధ్యక్షులుగా జి.శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె.లక్ష్మణరావు, మహిళా అధ్యక్షురాలుగా ఉమాదేవిలు ఎన్నికైనట్లు వారు తెలిపారు. అలాగే సంతబొమ్మాళి మండల నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా ఎస్.రామారావు, అధ్యక్షులుగా కె.తవిటిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రొక్కం మురళీధర్, సహాధ్యక్షులుగా విష్ణు, మహిళా అధ్యక్షురాలుగా శివజ్యోతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గిన్ని అప్పలరాజు, గౌరవ సలహాదారుగా బరాటం కామరాజు ఎన్నికైనట్లు వారు తెలిపారు.

3న విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస పట్టణ పరిధిలో వివిధ ప్రాంతాలలో మరమ్మతులు, చెట్టు కొమ్మలు కత్తిరించుట కొరకు ఆదివారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వన్ వే జంక్షన్, కంద్ర పేట, రైల్వే స్టేషన్ రోడ్డు, లక్ష్మి నగర్ వీధి మరియు కృష్ణాపురం జంక్షన్ నుండి శ్రీదేవి థియేటర్, కరంటు ఆఫీస్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, ఈ అంతరాయంనకు ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ బయ్యన్నాయుడు కోరారు.

పథకాలకు పంచాయతీ నిధులు మళ్ళించడం దారుణం

ఉమ్మడి జిల్లాల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గోండు శంకర్

విశాలాంధ్ర-పలాస : పంచాయతీ నిధులు సంక్షేమ పథకాలకు మళ్ళించడం దారుణమని ఉమ్మడి జిల్లాల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గోండు శంకర్ అన్నారు. శుక్రవారం పలాసలో పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లలో 12,918 గ్రామ పంచాయతీల 14,15 ఆర్థిక సంఘం లో విడుదల నిధులు కూడా ప్రభుత్వ పథకాలకు పక్క దారి పట్టించారని, కనీస మౌలిక సదుపాయాలు కూడా చేయలేని పరిస్థితుల్లో గ్రామపంచాయతీలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచులు నేడు గ్రామాలలో ఉత్సవ విగ్రహాలు లాగా మారిపోయారని వారి విధులు అధికారాలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం కలిగించిందని, దీన్ని సర్పంచులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. రాను రాను గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య లోపం తాగునీటి కొరత, రోడ్లు మరమ్మతు లేకపోవడం అన్ని విధాలైన మౌలిక సదుపాయాలు కల్పించలేకపోవడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇది ప్రభుత్వం చేసే తప్పిదమన్నారు. రాజకీయాలకు అతీతంగా డిసెంబర్ 10వ తేదీన రాష్ట్రస్థాయి సర్పంచులు సమావేశం నిర్వహించడం జరుగుతుందని, విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో న్యాయబద్ధమైన 16 డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతామని, ఇప్పటికే ప్రభుత్వంపై సర్పంచులు పోరాటానికి సిద్ధమవుతున్నారని, గ్రామాలలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, పెత్తనం గ్రామాల్లో పెరిగిపోయిందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరం నిధులు కేంద్ర ప్రభుత్వం 4,041 కోట్ల రూపాయలు విడుదల చేస్తే, ఆ నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం మింగేసిందని ఇంతవరకు విడుదల చేయలేదని, ఇది చాలా సిగ్గుచేటన్నారు. రాను రాను పంచాయతీలు పరిస్థితి దిగజారిపోతుందని ఈ 16 డిమాండ్లను, తక్షణమే పరిష్కరించాలని లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. డిసెంబర్ 10న నిర్వహించే రాష్ట్రస్థాయి జోనల్ విశాఖపట్నం విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల సర్పంచుల సమావేశం జరుగుతుందన్నారు. సమావేశంలో పి విఠల్ రావు, వజ్రపు కొత్తూరు మండలం పిఎం పురం సర్పంచ్ గొరకల వసంత స్వామి, వజ్రపు కొత్తూరు మండలం చిన వంక పంచాయతీ సర్పంచ్ దువ్వాడ హెంబాబు చౌదరి, మందస మండలం సువర్ణ పురం పంచాయతీ సర్పంచ్ కరగాన వాసు దేవరావు , పలాస మండలం గురుదాసు పురం పంచాయతీ సర్పంచ్ కుత్తుం రూపావతి , వజ్రపు కొత్తూరు మండలం సుంకర జగన్నాథ పురం సర్పంచ్ గాడి అఖిల్ పాల్గొన్నారు.

టెక్కలి : టెక్కలి స్థానిక పార్టీ కార్యాలయంలో

సర్పంచ్‌లు మాజీ సర్పంచ్ లతో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గొండు శంకర్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సర్పంచ్‌ల సమస్యలు, తదుపరి కార్యాచరణ కోసం చర్చించారు.ఈ కార్యక్రమంలో రోబిన్ శర్మ, పార్లమెంటరీ హెడ్ అజయ్ టీమ్, టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, సంతబొమ్మాళి మండల అధ్యక్షులు జీరు భీమారావు, హనుమంతు రామకృష్ణ, వెలమల కామేశ్వరరావు, మల్ల బాలకృష్ణతర్ర రామకృష్ణ, రెడ్డి అప్పన్న,కోళ్ల లవకుమార్, మాదిన లోకానందం,పూజారి శైలజ మరియు సర్పెంచ్‌లు, మాజీ సర్పెంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగన్మోహన్ రెడ్డి సేవలు ఆవశ్యకం

- కోవిడ్ కష్ట కాలంలోనూ అన్ని వర్గాల వారికి ఆర్థిక చేయూత
- అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అమలు వర్తింపు
- ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-బూర్జ: అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బూర్జ మండలం అయ్యవారి పేట గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంబంధిత అధికారులు, సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి నాలుగున్నర ఏళ్లలో ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరిస్తూ సమస్యలు తెలుసుకొన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న నవరత్న పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ప్రతి సచివాలయానికి ముఖ్యమంత్రి రూ.20 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని ఆయా సమస్యలను పరిష్కరించాలనే సీఎం చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. ఏ ఇంటికెళ్ళిన సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలంతా ఆనందోత్సాహాలతో స్వాగతం పలుకుతున్నారన్నారు. రోడ్లు, డ్రైన్లు వంటి సమస్యలు విషయంలో పరిష్కారానికి తగిన చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలతో దళారులకు అవకాశాలు లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు అర్హతగల లబ్ధిదారులకు అందుతున్నాయన్నారు. సచివాలయ మరియు వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు చేరేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పారదర్శక పాలనను ప్రవేశపెట్టారన్నారు. రైతులకు రైతు భరోసా కేంద్రాలు ద్వారా విస్తృత సేవలు అందిస్తున్నారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో సర్కారీ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు టిట్కో డైరెక్టర్ కండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీ బొడ్డేపల్లి సూర్యారావు, కరణం కృష్ణం నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు మండల సచివాలయాల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, పిఏసిఎస్ అధ్యక్షులు బాగాది నారాయణ మూర్తి, మండల సర్పంచ్ల సంఘ అధ్యక్షులు సూరపు ఉదయ్ కుమార్, స్థానిక సర్పంచ్ ఇప్పిలి సిమ్మమ్మ, ఎక్స్ సర్పంచ్ మామిడి శ్రీరాములు, ఉప సర్పంచ్ రామి నాయుడు, గార రాంబాబు, యువజన పార్టీ అధ్యక్షులు శ్రీను, ఇప్పిలి నర్సింహ మూర్తి మరియు వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

కిడ్నీ భాధితునికి రూ.10 వేలు పెన్షన్

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం నీలకంఠాపురం గ్రామానికి చెందిన కిడ్నీ బాధితులు గేదెల సన్యాసికి పది వేల రూపాయలు పెన్షన్ ప్రభుత్వం మంజూరు చేసింది ఈనెల నుండి మంజూరైన ఈపెన్షన్ పదివేలు రూలు నగదు క్లస్టర్ వాలెంటీర్ బి.లక్ష్మణరావు అందేజేయగా ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మఠం పూర్ణ, ఆపార్టీ సోషల్ మీడియా ప్రతినిధి గేదెల చిన్నబాబు, సమంబందిత వార్డ్ మెంబర్ కృష్ణారావు వైసీపీ నాయకులు జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

విశాలాంధ్ర-పలాస : యువత ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని పలాస ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దబ్బీరు భవానీశంకర& అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలాస ప్రభుత్వాసుపత్రిలో హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్.ఐ.వి అనేది అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని, ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలని, ముఖ్యంగా యువత హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు చిన్నంనాయుడు, రఘురాం, వీరాస్వామి, సుశీల, అరుణ, కిరణ్, గీతారాణి, మెడికల్ కౌన్సిలర్ శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్ శోభారాణిలు పాల్గొన్నారు.

బోనెలకు అరుదైన గౌరవం

విశాలాంధ్ర-పలాస : గ్రీన్ ఆర్మీ వ్యవస్థపక సభ్యులు బోనెల గోపాల్‌కు అరుదైన గౌరవం లభించింది. ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గ్రీన్ ఆర్మీని జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు మర్యాదపూర్వకంగా గోపాల్ కలిశారు. ఈ నెల 4న జిల్లా పశుగణాభివృద్ధి సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరవుతారని గోపాల్ తెలిపారు. ఆయతో పాటు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, ఇరిగేషన్ అధికారి పి.శ్రీనివాసరావు, బి.సి వెల్ఫేర్ అధికారి నీలాపు ఉపేంద్రలు ఉన్నారు.

మౌళిక సదుపాయల కల్పనతో విద్యా ప్రమాణాలు : స్పీకర్

విశాలాంధ్ర-పొందూరు : ప్రభుత్వపాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగుపరచాలంటే పాఠశాలల్లో మౌళికసదుపాయాలను కల్పించాల్సిందేనని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలం తాడివలస జెడ్పీ ఉన్నత పాఠశాలలో రూ 43 లక్షల ఆర్ఎంఎస్ఏ నిధులతో నిర్మించిన నూతన తరగతి భవనాలను శుక్రవారం ప్రారంభించారు. తరగతి భవనాలతో పాటు తరగతి గదులలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల దేనన్నారు. బోటనికల్ గార్డెన్‌గా తీర్చిదిద్దెందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ విషయం పై ఫారెస్టు అధికారులుతో సమావేశం ఏర్పాటు చేయాలనీ సమగ్రశిక్ష ఎపిసి జయప్రకాశ్‌కి సూచించారు. పాఠశాల ఆవరణలో మొక్కలునాటి అయన మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పచ్చదనంతో తీర్చిదిద్దిన ఉపాధ్యాయులుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఏపీసీ టి.జయప్రకాస్. ఎంఈవోలు రామరాజు, రాజారావు, ఎంపీపీ కిల్లి ఉషారాణి మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్, బి. సునీల్, బి.కృష్ణ కె.సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు తగదు : గొండు శంకర్

విశాలాంధ్ర-జలుమూరు : ఓట్ల కోసమే తప్పుడు ప్రచారం చేస్తున్నారని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడునని గురువారం పోలాకి మండలంలో ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో గొండు శంకర్ ప్రచారం చేసుకోవడం తగదని, జిల్లా వైసీపీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు దోమ మన్మథరావు ఆరోపించారు. శుక్రవారం అయన పాగోడు సచిలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నియమించారని అన్నారు. కానీ గొండు శంకర్ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడనని ప్రచారం చేయడం కేవలం ఓట్ల కోసమేనని అయన ఆరోపించారు. రాష్ట్రంలో, జిల్లాలో, మండలాల్లో వైసీపీ సర్పంచ్‌లు 90శాతం ఉన్నారని, టీడీపీ నాయకులు సర్పంచ్‌ల సంఘం నాయకుడని ఎలా ప్రకటిస్తారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సర్పంచ్‌లకు ముఖ్యప్రధాన్యత నిచ్చారని, ప్రతీ గ్రామ సచివాలయంలో ఒక ఛాంబర్ ఇచ్చి అర్హులైన బడుగు, బలహీన పేదలకు ప్రతీ పథకం అందేవిధంగా సచివాలయ సిబ్బంది వార్డు వలంటీర్‌లతో ప్రతీఒక్క లబ్దిదారునికి అందేవిధంగా చర్యలు చేపట్టి మహాత్మాగాంధీ కలలుగన్న స్వరాజ్యం తీర్చిదిద్దేందుకు పోరాడుతున్నారని, దీన్ని టీడీపీ వారు చూసి ఓర్వలేక ఇలాంటి ఫేక్ అధ్యక్షులను ఎన్నికుంటున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మన్మథరావు తెలిపారు.

3న జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాకుళంలోని టౌన్ : జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలోని టౌన్ హాల్ వేదికగా ఈ నెల 3న (ఆదివారం) జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీలను నిర్వహించనున్నట్లుగా జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బలభద్రుని సురేష్ కుమార్ (రాజా)తెలిపారు. అండర్ 14,17 విభాగాలలో బాలురు, బాలికలకి వేర్వేరుగా ఈ పోటీలను నిర్వహించనున్నట్లుగా పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనదలచే ఫెన్సింగ్ క్రీడాకారులు ముందుగా పేర్లను నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా ఎన్ఐఎస్ కోచ్ జోగిపాటి వంశీ వ్యవహరిస్తారని తెలిపారు. అర్హులైన క్రీడాకారులు పేర్లను పోటీలకి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. పేర్లను నమోదు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 3న ఉదయం 9గంటలకి నేరుగా టౌన్ హాల్ వద్దకు ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకుని హాజరుకావాలని తెలిపారు. ఈ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను ఈ నెల 8,9,10 తేదిల్లో విజయనగరంలోని జరగబోయే రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకి ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు. ఇతర వివరాల కోసం 7660874844 సంప్రదించాల్సిందిగా బలభద్రుని సురేష్ కుమార్(రాజా) కోరారు.

ఇంటింటికి తాగునీరు అందజేయడమే లక్ష్యం : ఎమ్ఎల్సి నర్తు

విశాలాంధ్ర-కవిటీ: గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి త్రాగునీరు అందజేయడమే లక్ష్యంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్ ఎల్ సి నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన కవిటి మేజర్ పంచాయతీ పరిధిలో 66 లక్షలు నిధులతో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికి కొళాయి పథకంను ఎమ్ఎల్సి నర్తు రామారావు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందుగా మూడు రోడ్ల కోడలిలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంపీటీసీ పూడి నీలాచలం,మండల కోఆప్షన్ సభ్యులు పొందవ చంద్రశేఖర్, ఈవోపీఆర్డి శివాజీ పాణిగ్రాహి, ఈవో వీరభద్ర స్వామి,వైయస్ రమణ, దుద్ది ధర్మారావు, మాజీ ఎంపీపీ పిఎం తిలక్, పిన్నింటి జయరావు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారుదులు, గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ధి అందాలి

- ఇదే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం... - బిజెపి జిల్లా అధ్యక్షులు ఎన్ఈఆర్

విశాలాంధ్ర-రణస్థలం : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ధి అందాలని, ఇదే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని, బీజేపీ జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం బంటుపల్లిలో భారత్ వికసిత సంకల్ప యాత్ర కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఈశ్వరరావు మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సమష్టి కృషి జరుగుతుందని..కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ... ముఖ్యంగా 5కేజీల ఉచిత బియ్యం గురించి, ఉచిత గ్యాస్ కనెక్షన్ గురించి, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ గురించి, ఉపాధి హామీ పథకం గురించి, ప్రధానమంత్రి అవాస్ యోజన గురించి, కిసాన్ సమ్మాన్ నిధి గురించి వివరిస్తూ ప్రజల నుండి సమాధానాలు రాబెట్టడం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్రీమతి రజని ఎన్ఈఆర్, నోడల్ ఆఫీసర్, వివిధ శాఖల అధికారులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న మందుబాబులు...

విశాలాంధ్ర-ఆమదాలవలస: పట్టణంలో మందుబాబుల ఆగడాలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయి. ఎక్కడబడితే అక్కడ మద్యం సేవించడం అక్కడే కాళీ సీసాలు గ్లాసులు విడిచిపెట్టడం పరిపా టిగా మారింది. రాత్రిపూట అసాంఘిక కార్య కలాపాలకు మైదానాలు నిలయాలుగా మారాయి. ముఖ్యంగా యువత ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడి ఆయా ప్రాంతా లను కలుషితం చేస్తున్నారు. ఆమదాలవలస పట్టణంలోని కళాశాల మైదానంలో రాత్రి పూట అసాంఘిక కార్యకలాపాలతో పాటు మందుబాబులు మద్యం సేవించేందుకు అడ్డాగా మారింది. గస్తీ కాసే పోలీసులు కూడా వారిని అడ్డుకోవడంలో విఫల మవు తున్నారని చెప్పాలి. నిత్యం విద్యార్థులతో కళకళలాడే ప్రాంగణంలో మద్యం సీసాలు దర్శనం ఇవ్వటం వాకింగ్ బ్యాచ్ లకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. కొంతమంది వాకింగ్ ట్రాక్ లోనే సీసాలు పగలగొట్టి వేయటం వంటి దుశ్చర్యలకు పాల్పడు తున్నారు. దీంతో వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారు. వేకువజామున నాలుగు గంటల నుంచి వృద్ధులు మహిళలు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు నడుస్తుంటారు. అలాగే పిల్లలు కూడా అక్కడ ఉండే జిమ్ చేసేందుకు ఎక్కువగా వస్తుంటారు. ఇటువంటి దృశ్యాలను చిన్నారులు కంటపడడం తొ పలువురు వృద్ధులు అసహనం వ్యక్తం చేశారు. కళాశాల, ప్రభుత్వ హైస్కూల్ కు ఒకే ప్రాంగణంలో ఉండడంతో ఇరువురు నైట్ వాచ్మెన్ లో ఉంటారు. వారు కూడా ఇటు వంటి కార్యకలాపాలను అదుపు చేయలేక పోవడం విడ్డూరంగా ఉందని పలువురు వాకర్స్ అంటున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు ఇటువంటి ఆగడాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఓటు వినియోగంపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఓటు వినియోగంపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం అని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. శుక్రవారం రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం దగ్గర ఇవిఎం డిమానిస్ట్రేషన్ సెంటర్‌ను, మొబైల్ ఇవిఎం డిమానిస్ట్రేషన్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ జండా ఊపి ప్రారంభించారు. ఓటరులను ఈవీఎంల పట్ల అవగాహన కల్పించడానికి ఎలక్షన్ కమిషన్ వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారని కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన అర్హులందరూ ఓటర్‌లుగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీకాకుళం వారు, శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి సి హెచ్ రంగయ్య, తహశీల్దార్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడులో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం మర్రిపాడు గ్రామ సచివాలయము పరిధిలో జరిగిన సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ దువ్వాడ వాణి ఆధ్వర్యంలో మండల వైకాపా నాయకులు ప్రజలకు వివారించారు. అనంతరం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు వివారించారు. ఈ సంధ్భంగా దువ్వాడ వాణి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే జగనన్న అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ సభ్యులు మేరుగు రాజేశ్వరీ అప్పారావు, సంతబొమ్మాళి మండల పిఏసిఎస్ చైర్మన్ కెల్ళి జగన్నాయకులు (గోవిందరావు), జె సి యస్ మండల ఇంచార్జీ మోడి భాస్కర రెడ్డి, మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు జీరు బాబురావు, వైస్ ఎంపీపీ పొందల రామకృష్ణ, నౌపడ, భావనపాడు పంచాయితీల సర్పంచ్‌లు పిలకా బృందా రవికుమార్ రెడ్డి, బుడ్డా మోహన్ రెడ్డి, పి ఎ సి ఎస్ డైరెక్టర్ మార్పు నాగ భూషణ్, ఎంపీటీసీ సుధ, జనపాన దశరథ రెడ్డి, ఎంపీటీసీ అంగ అప్పారావు, ఆనంద్ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది, క్లస్టర్ వాలంటర్లు, గృహసారధులు, కన్వీనర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిసెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

- 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలనే దృశ్యా, డిసెంబర్ 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి వారి ఆదేశాల ననుసరించి, ఈ నెల అనగా డిసెంబర్ 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రెండు రోజులు ప్రతీ పోలింగ్ బూత్ వద్ద ఉదయం 10.00 గంటల నుండి సాయంత్ర 5.00 గంటలవరకు బిఎల్ఓ లు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశం ప్రతీ ఒక్కరు వినియోగించు కోవాలన్నారు. ఇందు నిమిత్తం సంబంధిత ఇఆర్ఓ లు విస్తృతంగా ప్రచారం నిర్వహించి 18 సంవత్సరాల నిండిన ప్రతీ ఒక్కరు ఓటు పొందేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఎయిడ్స్ భూతాన్ని తరిమి కొడదాం

ప్రిన్సిపాల్ పేడాడ రాజేశ్వరరావు

విశాలాంధ్ర-కవిటీ: ఎయిడ్స్ భూతాన్ని తడిమి కొడదామని ప్రిన్సిపల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణంలో విద్యార్థులచే మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ మహమ్మారి ఎయిడ్సును తరిమికొట్టాలని అన్నారు.ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించి ఎయిడ్స్ భూతాన్ని తరిమికొట్టాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. జె. పాపారావు, జి.విష్ణుమూర్తి,పి. హరి,కె. ఉగాది నాయుడు,బి. శ్రీనుబాబు, డి.అనసూయ, కె.కరుణశ్రీ, డి.రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

జనార్దన్ మాస్టారుకి ఘన సత్కారం

విశాలాంధ్ర-పొందూరు : పొందూరుకు చెందిన ప్రముఖ సంకీర్తనాచార్యులు, విశ్రాంత ఉపాధ్యాయుడు బొడ్డేపల్లి జనార్ధనరావుకు సింహాచలంలోని శ్రీవరహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం సాంస్కృతిక కళావేదికపై ఘనసత్కారం జరిగింది.కళావేదిక నిర్వహించిన భజన(సంకీర్తన) కార్యక్రమంలో జనార్ధనరావు వైష్ణవ సంప్రదాయంలో సకల దేవతలను ఉద్దేశించి సంకీర్తన గీతాలను అత్యంత శ్రావ్యంగా ఆలపించారు. ఈ సందర్భంగా గురువారం వేదిక కమిటీ నిర్వాహక ప్రతినిధి మారుతి మాస్టారికి దుశ్శాలువ కప్పి జ్ఞాపికను అందజేసి సన్మానించారు. భక్తి కళారంగంలో జనార్ధనరావు గత మూడు దశాబ్దాలుగా రాణిస్తున్నారు. మాస్టారికి గతంలో అవధాన సరస్వతీ, ద్విసహస్రావధాని డా.మాడుగుల నాగఫణిశర్మ ప్రేమపూర్వకంగా సత్కరించి ఆశీస్సులు అందజేశారు.

జాతీయ లోక్అథాలత్ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస సివిల్ కోర్టు ఆవరణలో ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అథాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, పలాస కోర్టు ఇన్‌చార్జీ న్యాయమూర్తి మల్లా చక్రవర్తి అన్నారు. శుక్రవారం కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత వరకు అసంపూర్తిగా ఉన్న సివిల్, క్రిమినల్, వరకట్న వేధింపుల కేసుల్లో బాధితులతో చర్చించి రాజీ పడే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కాశీబుగ్గ ట్రైన్ డిఎస్‌పి రాజారావు, కాశీబుగ్గ, వజ్రపుకొత్తూరు పోలీసు అధికారులు, బార్ అసొసియేషన్ అధ్యక్షులు ఎస్.విశ్వేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు పిఎల్ నారాయణ, బి.కె.ఆర్. పట్నాయిక్, కె.రజనీకుమార్, కె.ప్రభాకర్, వి.రవి, ఎల్.సి.హెచ్.ఆర్ ఘనీ, దేవాశ్రీ, లక్ష్మీ, పిండి వెంకటరావు, కోర్టు సూపరింటెండెంట్ పాణిగ్రాహిలు పాల్గొన్నారు.

తెలుగు భాషా వ్యాప్తికి నార్ల కృషి అమోఘం

విశాలాంధ్ర-ఎచ్చర్ల : పత్రికా సంపాదకులు సాహితీవ్యాప్తంగా నార్ల వెంకటేశ్వరరావు తెలుగు భాషా వ్యాప్తికి చేసిన కృషి అమోఘమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధ్యాపకులు అభిప్రాయపడ్డారు వర్సిటీలోని విభాగం జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నార్ల వెంకటేశ్వరరావు 115వ జయంతిని నిర్వహించారు సరళమైన వ్యవహారిక భాషను పత్రికల ద్వారా ప్రాచుర్యం కల్పించిన ప్రముఖుల్లో నాటి సంపాదకులు నార్ల ముఖ్యులు అన్నారు నార్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ రెడ్డి తిరుపతిరావు అధ్యాపకులు డాక్టర్ గుంట లీల వరప్రసాదరావు గెస్ట్ ఫ్యాకల్టీ ఎం నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి వైఎస్ఆర్ భీమా వర్తింపచేయాలి

విశాలాంధ్ర-పలాస : మండలం నీలావతి గ్రామానికి చెందిన సుందరరావు చెల్లూరి సుందరరావు, రాగులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని, ఆయా కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా వర్తింపజేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నీలావతి గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి బీమా వర్తించదని వాలంటీరు చెబుతున్నారని, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి అన్ని రకాల సేవలు అందిస్తున్నామన్నది బూటకమని ఈ సంఘటనతో తెలిందని అన్నారు. సుందరరావుకు బీమా ధరఖాస్తు చేస్తే డోర్ లాక్ అని వస్తుందని, ఒకదానికి ఒకటి కూడా సంబంధం లేదని కారణాలు వాలంటీర్ చెబుతున్నారని అన్నారు. వాలంటీర్లపై అధికారుల పర్యవేక్షణ కొరవడుతుందని అనడానికి ఇది నిదర్శనమని, ఇంత లోపభూయిష్టంగా ఉండే వాలంటీర్ వ్యవస్థ బాగా నడుతుందని నాయకులు గొప్పలు చెప్పుకోవడం వెనుక అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఆ రెండు కుటుంబాలు వీధిన పడుతున్నాయని, ఆ కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకొని వైఎస్ఆర్ బీమా వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, న్యూడెమాక్రసీ, లిబరేషన్ నాయకులు చాపర వేణుగోపాల్, ఎన్.గణపతి, వంకల మాధవరావు, మద్దిల రామారావులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటలపై నైపుణ్య శిక్షణ

- కె వి కె సమన్వయకర్త డాక్టర్ భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఉద్యానవన పంటలు నర్సరీల పెంపకం యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ అందించినట్లు కె వి కే సమన్వయకర్త డాక్టర్ కే భాగ్యలక్ష్మి తెలిపారు. విజ్ఞాన కేంద్రంలో ఆత్మ ఆర్థిక సౌజన్యంతో మూడు రోజుల పాటు ఉద్యానవన పంటలపై శిక్షణ అందించి, శుక్రవారం ముగింపు సమావేశంలో మాట్లాడుతూ పండ్ల తోటలో మొక్కల నారు తయారీ, మామిడి జామ నిమ్మ సపోటా తోట పంటలు నారు తయారీ నర్సరీలపై వివ రించారు. అలాగే పూలు అలంకరణ మొక్క లు నర్సరీ తయారీ విధానం పై వివరించారు. తక్కువ సమయంలో ఆదాయాన్నిచ్చే కూర గాయల పెంపకం వాటి నాణ్యత వివరాల పై శిక్షణ అందించారు. దీర్ఘకాలంలో ఆర్థిక ఆదా యాన్నిచ్చే పండ్ల తోటల పెంపకంపై కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ వి హరికుమార్ వివరించారు. నారుమల్లు, విత్తన పెంపకం, విధానం తదితర అంశాలపై మూడు రోజుల పాటు శిక్షణ అందించారు. నర్సరీ ఏర్పాటుకు సంబంధించి నర్సరీ యాక్ట్ ప్రభుత్వ ప్రోత్సా హాల గురించి ఉద్యానవన శాఖ అధికారి అవంతి కుమారి వివరించారు.

అభ్యర్థిగా ఉంటా ఆశీర్వదించండి : సిరిపురం

విశాలాంధ్ర-కొత్తూరు : రానున్న ఎన్నికల్లో పాతపట్నం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీలో ఉంటా నన్ను ఆశీర్వదించండి అని మండలం పొన్నూటూరు, రాయల, దిమిలి గ్రామాల్లో శుక్రవారం పర్యటించిన ప్రముఖ విద్యావేత్త, ఉన్నత సాంకేతిక నిపుణులు సిరిపురం తేజేశ్వరరావు ఆ గ్రామాల పెద్దలను, యువతను అభ్యర్థించారు పొన్నూటూరు సర్పంచ్ ప్రతినిధి యెద్దు సంతోష్, మరికొందరు పెద్దలను, రాయలలో మాజీ సర్పంచ్ సొంట్యాన జనార్దన, దిమిలి గ్రామంలో పెద్దలు దారపు కృష్ణారావు, దారపు రామకృష్ణ మరికొందరు పెద్దలను యువతను సిరిపురం మర్యాద పూర్వకంగా కలిసి ప్రజా అభ్యర్థిగా పోటీలో ఉంటాను, మీ సహకారం అందివ్వండి అని తన ఆలోచనలను వారిముందు సిరిపురం ఉంచారు. ఒకవిధంగా చెప్పాలంటే సిరిపురం ఎన్నికలకు సిద్ధం అయ్యి ప్రచారాన్ని చేపట్టారని చెప్పాలి.

బాబుతోనే భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : చంద్రబాబు నాయుడు తోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రెడ్డి అప్పన్న అన్నారు. గోవిందాపురం పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పంగ అసిరినాయుడు, సవ్వాన ప్రసాదరావు, అమ్మన్న ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస మండలం బ్రాహ్మణతర్ల గ్రామానికి చెందిన దొక్కారి కామయ్య(64) రెండు రోజుల క్రితం కొత్త పారసాంబ జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదం జరగగా తీవ్ర గాయాలయ్యాయి.విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు కాశీబుగ్గ ఎఎస్సై గణపతి తెలిపారు. మృతుడు బ్రాహ్మణతర్ల గ్రామంలో నివాసం ఉంటూ కాశీబుగ్గ సెగిడి వీధిలో పాడి పశువులు కాస్తూ ఉంటాడు. గురువారం తెల్లవారుజామున బ్రాహ్మణతర్ల గ్రామం నుంచి కాశీబుగ్గకు నడుచుకుంటూ వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడుకు బార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై గణపతి తెలిపారు.

పల్లెగూటికి పండగొచ్చింది... చిత్రాన్ని ఆదరించండి

సినీనటులు డా.కుమార్ నాయిక్

విశాలాంధ్ర-పలాస : కంచరాన తిరుమలరావు కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం వహించిన పల్లె గూటికి పండగొచ్చింది చలనచిత్రాన్ని ఆదరించాలని సినీ నటులు డాక్టర్ కుమార్ నాయిక్ అన్నారు. శుక్రవారం అన్నపూర్ణ సినిమా థియేటర్‌లో చిత్రం విడుదల సందర్భంగా హాలు ఆవరణలో కేకను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వాతావరణం, వ్యవసాయమే ప్రధానాంశంగా సాగిన సినిమాలో నటించే అవకాశం రావడం హర్షనీయమని అన్నారు. తనతోపాటు గొల్లమాకన్నపల్లికి చెందిన సినీనటుడు అమ్మ రామక్రిష్ణ కూడా నటించారని తెలిపారు. అనంతరం సినిమా హాలు యజమాని విజయకుమార్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రాంతానికి చెందిన పలువురు కళాకారులు సినిమాలో నటించడం ఆనందంగా ఉందన్నారు. సినీ గేయ రచయిత కుత్తుం వినోద్ మాట్లాడుతూ పల్లె పాటలను చిత్రంలో చూపించడం శుభపరిణామ మన్నారు. ప్రభుత్వమే ఉద్యోగాలు విధిగా కల్పించాలని, ఆశతో చూడకుండా వ్యవసాయంతో కూడా అద్భుతమైన జీవనాన్ని కొనసాగించవచ్చనే ఇతివృత్తంతో సాగిన సినిమాలో ప్రముఖ నటులు సుమన్, సాయికుమార్, అన్నపూర్ణ, రఘుబాబు, టెక్కలి శ్రీను, తిరుపతిరావు, పత్తిరి తాతారావు, నాగమణి నటించగా సింధు సంగీతాన్ని అందించారు. కంచరాన లక్ష్మీ నిర్మాతగా వ్యవహ రించారు. ఈ చిత్రంలో సినీ నటులు సాయికుమార్ శ్రీకాకుళ చరిత్ర చక్కగా వివరణ అద్భుతం ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తుంది.

కొత్తమ్మతల్లి హుండీ ఆదాయం రూ.4.85 లక్షలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయప్రాంగణంలో గల ఆరు ధర్మహుండీలు 41 రోజులకు లెక్కించగా రూ. 4.85.278లు ఆదాయం వచ్చిందని కొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాకిష్ణ శుక్రవారం తెలిపారు. శ్రీకాకుళం దేవాదాయశాఖ సీనియర్ అసిస్టెంట్ జి.వి.బి.ఎస్. రవికుమార్ ఆధ్వర్యంలో ఈ హుండీల లెక్కింపు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోయిన మాధవి, కమిటి సభ్యులు, దుంపల వెంకటేశం, దేవాదాయ సిబ్బంది, మరియు సత్యసాయి సేవ సమితి భక్తులు, ఆలయ అర్చకులు కమ్మకట్టు అప్పలరాజు రెడ్డి, కమ్మకట్టు మాధవరెడ్డి, స్థానిక పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన మామిడి శ్రీకాంత్

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : మండలంలోని దొంకలబడవంజ గ్రామానికి చెందిన పారశెల్లి ప్రకాశరావు, బెవర నరసయ్యలు అనారోగ్యంతో బాధపడుటంతో వారిని రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ శుక్రవారం పరామర్శి త్వరగా కోలుకోవాలని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి కిలారి త్రినాథులు, వెంకటరమణ, గేదెల శ్రీనివాసరావు, కె.అర్జునరావు, గేదెల విశ్వేశ్వరరావు, పైల తవిటినాయుడు, కళింగపట్నం రాంబాబు, గొల్లపల్లి రమణయ్య, ఎస్.పున్నయ్య, డి.నవీన్, శ్రీను తధితరులు పాల్గొన్నారు.

నౌపడలో ఘనంగా అయ్యప్పస్వామి తిరువీధి మహోత్సవం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండలం నౌపడ పంచాయతీ జగన్నాధపురం అయ్యప్ప సన్నిధానం అయ్యప్ప స్వామి భక్తులు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం అయ్యప్ప స్వామి తిరువీది మహొత్సవం ఘనంగా నిర్వహించారు. సన్నిదాన గురుస్వాములు, స్వాములు, ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. యమల పేట, పాలవానిపేట కోటవాని పేట, జగన్నాధపురం, నౌపడ గ్రామాల్లో ఊరేగింపుగా బయలుదేరారు. వందలాదిమంది మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి దీపాలతో ఊరేగింపుగా తిరువీధిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండలము జెడ్ పిటిసి పాల వసంతరెడ్డి భక్తి పూర్వకంగా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువత కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షిస్తుండగా, నౌపడ పోలీసులు ట్రాఫిక్, రక్షణ ఏర్పాట్లు చేశారు.

ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించడమే జగనన్న లక్ష్యం : ఎమ్మెల్సీ నర్తు

విశాలాంధ్ర-కవిటీ: వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించడమే జగనన్న లక్ష్యం అని ఎం ఎల్ సి నర్తు రామారావు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన కవిటి సచివాలయం-2 పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కవిటి సచివాలయం-2 పరిధిలో గత నాలుగున్నర ఏళ్లలో సంక్షేమ పథకాలు క్రింద 24 కోట్ల 72 లక్షల 6 వేల,3 వందల తొమిది రూపాయలు,అభివృద్ధి కార్యక్రమాలు కింద మూడు కోట్ల 25 లక్షల యాభై ఒక వెయ్యి 353 రూపాయలు మొత్తం 27 కోట్ల 97 లక్ష ల 57 వేల 6వందల 62 రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్,ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం,ఈ.ఒపిఆర్డి శివాజీ పాణిగ్రహి, ఈవో వీరభద్ర స్వామి,ఆర్బీకే చైర్మన్ దువ్వు కృష్ణా రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్,మాజీ ఎంపీపీ పిఎం తిలక్,దుద్ది ధర్మారావు,పిన్నింటి జయరావు, సచివాలయ సిబ్బంది,సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు,గ్రామ వాలంటీర్లు,గ్రామస్తులు, వైయస్సార్సీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి లడ్డూతోపాటు కళ్యాణం అక్షతలు ఇవ్వాలి

టిటిడి ఎఓను కోరిన భక్తుడు గొనపు అప్పన్న

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : తిరిమల తిరుపతి దేవస్థానంకి వెళ్లి శ్రీవారిని దర్శించుకున్న భక్తులకు లడ్డూ ప్రసాదంతో పాటు కళ్యాణం అక్షతలు ఇవ్వాలని సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన భక్తుడు గొణపు అప్పన్న టిటిడి ఈఓను కోరారు. శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం డయల్ యువర్ ఈఓ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు శ్రీవారి లడ్డు ప్రసాదం తో పాటు, స్వామి వారి కల్యాణ అక్షింతలను పంపిణీ చేయాలనీ కోరారు. అదేవిధంగా విశాఖపట్నం ఎండాడ కొండపై గల వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చే కోస్తాంధ్ర, దూరప్రాంత భక్తులకు అన్నప్రసాద వితరణ చేయాలని కోరారు. అలాగే స్వామి వారి నిత్య ఆర్జిత సేవలైన సుప్రభాతం, కల్యాణోత్సవంలో భక్తులకు ప్రవేశం కల్పించాల్సిందిగా టి.టి.డి ఈఓ ఏ.వి ధర్మారెడ్డి గారిని కోరడం జరిగిందని అప్పన్న తెలిపారు.

ఆరోగ్యకర సమాజం కోసం ఆడుదాం ఆంధ్రా..

- డిసెంబర్ 15 నుంచి పోటీలు.. 13వ తేదీ లోపు రిజిస్ట్రేషన్స్ పూర్తి కావాలి

- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు, మరోవైపు ఆరోగ్యకర సమాజాన్ని కాంక్షిస్తూ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. డిసెంబర్ 15 నుంచి 2024 ఫిబ్రవరి 3 వరకు నిర్వహించనున్న 51 రోజుల మెగా స్పోర్ట్ ఈవెంట్ 'ఆడుదాం ఆంధ్రా'కు జిల్లా స్థాయిలో సన్నద్ధతపై ఆయన అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తోందని 15 ఏళ్ల పైబడిన వారు పాల్గొనవచ్చన్నారు. గ్రామ స్థాయిలో పాల్గొని గెలుపొందిన వారికి మండల స్థాయిలో, ఆ తర్వాత నియోజకవర్గం, జిల్లా చివరిగా రాష్ట్ర స్థాయిలలో పాల్గొనే అవకాశం ఉంటుందని, విజేతకు నగదు బహుమతులు ఉంటాయని, పోటీల్లో పాల్గొన లేని వారి కోసం యోగా, రన్నింగ్ మారథాన్‌లు నిర్వహిస్తారని, క్రీడాకారులకు అవసరమైన కిట్లను సంబంధిత సచివాలయ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచి, అందుకు అనుగుణంగా క్రీడా మైదానాలను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయిలో ఎంపీడీఓలు, నియోజకవర్గ స్థాయిలో ఆర్డీఓలు, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్లు కార్యక్రమాలకు చైర్మన్‌లుగా వ్యవహరిస్తారని, కార్యక్రమాల నిర్వహణకు ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, శాప్ అధికారులను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంకా పోటీల్లో పాల్గొనేవారు 1902కు కాల్ చేసి కూడా రిజిస్టర్ చేసుకోవచ్చని, దీనికి డిసెంబర్ 13వ తేదీ చివరి రోజని, ఆటల్లో పాల్గొనే వారికి నియోజకవర్గ స్థాయి నుంచి భోజన, వసతి ఏర్పాట్లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో ఆర్. వెంకట్రామన్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు డివి.విద్యా సాగర్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా నోడల్ అధికారి వాసుదేవరావు, ముఖ్య ప్రణాళిక అధికారి వి.ఎస్.ఎస్. లక్ష్మీప్రసన్న, జిల్లా బిసి సంక్షేమ అధికారి అనురాధ, సెట్ శ్రీ సిఈవో ప్రసాద రావు, చీఫ్ కోచ్ శ్రీధర్, శ్రీకాకుళం మున్సిపల్ కమీషనర్ చల్లా ఓబులేసు, నెహ్రూ యువ కేంద్రం కో ఆర్డినేటర్ ఉజ్వల్, మెప్మ పిడి ఎం.కిరణ్ కుమార్, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఉమా మహేశ్వరరావు, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సాంబ మూర్తి, అన్ని మండలాల ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలి

విశాలాంధ్ర-మందస : పశువైద్య సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించి పాడి రైతులకు సేవలు అందించాలని ఆ శాఖా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.కిశోర్ అన్నారు. శుక్రవారం మందస పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న బ్రుసెల్లోసిస్, పిపిపిఆర్ వ్యాక్సినేషన్, యానిమల్ హెల్త్‌కార్డు పంపిణీ వంటి విధుల్లో పురోగతిని పరిశీలించి సిబ్బందిని అభినందించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు పలాస పశువైద్యశాల ఎ.డి డాక్టర్ పి.చంద్రశేఖర్, వజ్రపుకొత్తూరు,మందస పశు వైద్యాధికారులు మెట్ట పాపారావు, దువ్వాడ శ్రీకాంత్‌లు ఉన్నారు.

ఎయిడ్స్‌పై అందరూ అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఎయిడ్స్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉందాం.. అడ్డుకట్ట వేద్దాం అని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ ని ఆయన ప్రారంభించారు. ఈ ర్యాలీ ఏడు రోడ్ల కూడలి మీదుగా పాత బస్సు స్టెండ్ కి చేరుకొని బాపూజీ కళామందిర్ వరకు సాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అప్రమత్తంగా ఉండటంతోనే మహమ్మారిని అంతం చేయగలమని, రక్త మార్పిడి సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎయిడ్స్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఎయిడ్స్ పై వివిధ అవగాహన కార్యక్రమాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎయిడ్స్ పై జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎయిడ్స్ అపోహాలు వద్దని చెప్పారు. రక్త పరీక్షలు చేసినపుడు వైద్య సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అందరూ సమానతతో ఉండాలని కోరారు. అలాగే నేటికీ జిల్లాలో 8వేలు మందికి యాంటీ రైట్రోవైరల్ థెరఫీ చికిత్స, 2వేలు మందికి పెన్షలు అందజేయడం జరుగుతుందన్నారు. ర్యాలీ అనంతరం బాపూజీ కళామందిర్ లో అవగహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి మాట్లాడుతూ హెచ్ఐవి విజృంభణ ఎలా జరుగుతుందో వివరించారు. హెచ్ఐవి పాజిటివ్ ఉన్నంత మాత్రాన ఎయిడ్స్ ఉన్నట్లు కాదు. మూడు స్థాయిలు దాటిన తర్వాత ఎయిడ్స్ మారుతుందన్నారు. హెచ్ఐవి రాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. హెచ్ఐవి పాజిటివ్ గా గుర్తించిన వారు తప్పని సరిగా చికిత్స తీసుకుంటూ మందులు తీసుకోవాలన్నారు. అదనపు జిల్లా వైద్య అధికారి, ఎయిడ్స్, లేప్రసి అధికారిణి డాక్టర్ అనూరాధ మాట్లాడుతూ జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. ఎయిడ్స్ నియంత్రణకు చేపట్టవలసిన జాగ్రత్తలు వివరించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారితో ఎయిడ్స్ నియంత్రణకు తమ వంతు కృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఆర్ సన్యాసినాయుడు, ఎయిడ్స్ వైద్య అధికారి డా, బి.అప్పలనాయుడు, డిఐఓ ఈశ్వరీ దేవి, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకట రమణ, ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి ఉమామహేశ్వరరావు, రిమ్స్ ప్రతినిధి పద్మావతి, సమాజ సేవకులు మంత్రి వెంకట స్వామి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్వీప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రమణ, ఎన్ సి సి కామెండర్ పోలినాయుడు, ఎస్ సి సి విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆమదాలవలస: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం అధికారి జలుమురు రవిబాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ నారాయణరావు ప్రోగ్రామ్ ఆఫీసర్ లు హెచ్ఐవి నియంత్రణ పై మాట్లాడారు. నియంత్రణకు మనం చేయాల్సింది ఒక్కటే మనం మన మనసును అదుపులో పెట్టుకోవడం. గుర్తుపెట్టుకోండి దయవుంచి మనకు స్వచ్ఛమైన భారతదేశం కావాలి. ముందుగా కళాశాల నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు విద్యార్థులు నినాదాలతో చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు నమోదుపై అవగాహన ర్యాలీ... తాసిల్దార్ కార్యాలయం నుండి వన్ వే ట్రాఫిక్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు మండల రెవెన్యూ అధికారి మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ఓటర్ల ఎన్రోల్మెంట్ గురించి భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఓటరు చైతన్యంపై నినాదాలు చేశారు. ఓటరు తీర్పు తెస్తుంది మార్పు, ఓటరు తెలుసుకో - ఈ జగతిని ఏలుకో, ఓటు బాట నడవరా- ప్రగతి బాట సాగరా, వయోజన ఓటింగ్ - ప్రయోజన ఓటింగ్, 18 ఏళ్లు నిండిన వాళ్ళు - కావాలి వాటర్ దేవుళ్ళు, ప్రతి పౌరుడికి ఓటు ఓ వరం ప్రజాస్వామ్యానికి అదే మూల ధనం అంటూ నినాదాలు చేశారు .అనంతరం నియోజకవర్గ ఎన్నికల డి టి మురళీధర్ నాయక్ మాట్లాడుతూ ఈ స్వీప్ ప్రోగ్రాం లో పాల్గొని మీ గ్రామాల్లో 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను ఓటు పొందేటట్లు భాగస్వామ్యం చేయాలని సూచించారు. రెవిన్యూ అధికారులు పరువులు విద్యార్థులు పాల్గొన్నారు.

పొందూరు: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండలం లోలుగు గ్రామం ఉపహార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. వ్యాధిపై అవగాహనపర్చేందుకు పూర విధుల్లో ప్రజలకు అర్థమైన రితులో హెరారేత్తిన నినాదాలు చేసారు. భయం వొద్దు -జాగ్రత్త ముద్దు, ఎయిడ్స్ పై అప్రమత్తం కావాలి కావాలి,ఎయిడ్స్ అంటువ్యాధి కాదు -అంటించుకొనే వ్యాధి అంటూ నినాదాలు చేసారు. ఈకార్యక్రమంలో బెజ్జిపురం వై సి బి సిబ్బంది కాళ్ళ శ్రావణి, ఆరోగ్య సిబ్బంది రవి, సూర్యకళ, పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి, ఉపహార్ సిబ్బంది బి ఎం పాల్, ఏసు దాస్, లోపేంటీ అప్పారావు, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల దండుగోపాలపురం

ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినము సంధర్భంగా శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమము నిర్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడంతో, ప్రజలు తరచూ తీవ్ర పరిణామాలను చవిచూడాల్సి వస్తోందని అటువంటి పరిస్థితిలో, ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని జరుపుతూ ప్రజలలో ఈ వ్యాధి పై అవగాహన కలిగించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించిందని అన్నారు. 1980ల కాలంలో వచ్చిన ఈ వ్యాధికి ఇప్పటికీ మందులు లేకపోవటం,. కొన్ని రకాల మందులతో.. ఈ వ్యాధిని కంట్రోల్ చెయ్యగలుగుతున్నారని అన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదు, అంటించుకొనే వ్యాధి. ఎయిడ్స్ కి మందు లేదు, నివారణ ఒక్కటే మార్గము.అని విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థులు ఎయిడ్స్ చిహ్నం అయిన, రెడ్ రిబ్బన్ ఆకృతిలో కూర్చుని వస్త్రాలతో రెడ్ రిబ్బన్ ను ఏర్పరచి అందరికీ అవగాహన కలిగేటట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, క్రిష్ణవేణి, సి ఆర్ పి, రోజా, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.